

లభ్యంకాని తల్లి, బిడ్డల ఆచూకీ

ప్రజాశక్తి-రావులపాలెం

మహిళను, ఆమె కుమార్తెను రావులపాలెంలోని గౌతమి గోదావరిలోకి తోసేసిన సంఘటనలో తల్లి బిడ్డల ఆచూకీ నేటికీ పోలీసులకు లభ్యం కాలేదు. రావులపాలెం ఎస్ఐ వెంకట రమణ ఆధ్వర్యంలోని పోలీసులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. గోదావరిలో కొట్టుకుపోయిన సుహాసిని, జెర్సీల కోసం రావులపాలెం, ఆలమూరు పోలీసులు రెండు ప్రత్యేక బోట్లతో గౌతమీ గోదావరిలో గాలిస్తున్నారు.



గౌతమి గోదావరిలో గాలిస్తున్న పోలీసులు

వరద బాధితులందరికీ సాయం

- లంక గ్రామాల్లో రక్షణ గోడల నిర్మాణానికి చర్యలు
- ఆర్‌బికెల్లో రెండు రోజుల్లో బాధితుల జాబితా
- కోనసీమ జిల్లా ముంపు ప్రాంతాల్లో పర్యటించిన సిఎం జగన్

ప్రజాశక్తి- అమలాపురం, ముమ్మిడివరం, అయినవిల్లి

వరద బాధితులందరికీ సాయం అందిస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తెలిపారు. జిల్లాలోని ముంపు గ్రామాలైన ముమ్మిడివరం మండలం గురజాపులంక, కూనలంక, లంక ఆఫ్ ఠానేలంక, అయినవిల్లి మండలం కొండుకుదురు లంకల్లో ఆయన మంగళవారం పర్యటించారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం ఉదయం 9.20 గంటలకు ఆయన తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం నుంచి కోనసీమ జిల్లాకు హెలీకాప్టర్‌లో బయలుదేరారు. ఉదయం 9.40 గంటలకు ముమ్మిడివరం మండలం గురజాపులంక చేరుకున్నారు. అక్కడ వరద బాధితులతో సమావేశమయ్యారు. వరదలకు అందిన సాయం, అధికారులు స్పందించిన తీరుపై ఆరా తీశారు. అనంతరం లంక ఆఫ్ ఠానేలంక, రామాలయంపేట గ్రామాల్లో కాలినడకన పర్యటించారు. బాధితులను పరామర్శిస్తూ, వినతులు స్వీకరిస్తూ ముందుకు సాగారు. అనంతరం వరద బాధితులతో సమావేశమయ్యారు. వరద ప్రభానికి గురైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి ఉన్న తేడాను గమనించాలని కోరారు. గతంలో పాలకులు పేపర్లో ఫొటోలు వస్తే చాలు అనుకునేవారన్నారు. తాము అలా



బాధితులతో మాట్లాడుతున్న సిఎం జగన్



కరచాలనం చేస్తున్న సిఎం జగన్

కాదన్నారు. వరద బాధితులను ఆదుకునేందుకు కలెక్టర్లకు వారం రోజులు సమయం ఇచ్చామన్నారు. తానే స్వయంగా వచ్చి బాధితులను కలుస్తానని చెప్పానన్నారు. ఆ మేరకు రెండు రోజులుగా వరద బాధితులతో మాట్లాడుతున్నానని తెలిపారు. పేదలకు సాయం అందించే విషయంలో వెనుకడుగు వేయకూడదని, తక్కువ నష్టం జరిగినా రూ.10వేలు ఇవ్వాల్సిందేనని కలెక్టర్లను ఆదేశించానని తెలిపారు. ఈ సీజన్‌లో నష్టపరిహారం ఆ సీజన్‌లోనే అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతుల పేరు, విస్తీర్ణం, పంట నష్టం వివరాలు ఆర్‌బికె రికార్డుల్లో పొందుపరుస్తామని తెలిపారు. పంట నష్టం జరిగితే వెంటనే ఆర్‌బికెలో నమోదు చేయించుకోవాలన్నారు. జాబితాలో ఎవరి పేరైనా లేకుంటే ఆర్‌బికెల్లో ఫిర్యాదు చేయాలన్నారు.

రూ.150 కోట్లతో లంక గ్రామాల్లో రక్షణ గోడ నిర్మాణం

లంక గ్రామాల ప్రజలను వరద నుంచి రక్షించేందుకు రూ.150 కోట్లతో రివెట్‌మెంట్ వాల్ నిర్మాణం చేపడుతున్నట్లు సిఎం జగన్ చెప్పారు. దీని వల్ల నదీకోతను అరికట్టడమే కాకుండా చాలా వరకూ లంకగ్రామాలకు వరద నుంచి రక్షణ లభిస్తుందన్నారు. వీలైనంత త్వరగా ఈ పనులను ప్రారంభిస్తామని తెలిపారు. ఈ మేరకు వెంటనే ప్రతిపాదనలు రూపొందించాలని ఇంజినీర్లను ఆదేశించారు. రెండు నెలల్లోనే పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

చిన్నారుల వైద్యానికి ఆర్థిక సాయం

అనారోగ్యంతో బాధపడుతున్న ఇద్దరు చిన్నారుల వైద్యానికి ముఖ్యమంత్రి జగన్ ఆర్థిక సాయం అందించారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కొవ్వూరు మండలం సీతంపేటకు చెందిన బాలిక లక్ష్మీ రేణుక కొంత కాలంగా ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధితో బాధపడుతోంది. నిరుపేద కుటుంబం కావడంతో కుమార్తెకు వైద్యం అందించలేక ఆమె తల్లిదండ్రులు నాగలక్ష్మి, గోవింద్ నిస్సహాయంగా మిగిలారు. అలాగే గోపాలపురం భీమోలుకి చెందిన ఐదేళ్ల చిన్నారి జి.గుబ్బాలయ్య తలస్సేమియాతో బాధపడుతున్నారు. రోజువారీ కూలీలు కావడంతో చిన్నారి వైద్యం చేయించలేకపోతున్నామని తల్లి నాగలక్ష్మి వాపోయింది. ఈ మేరకు వారు జిల్లాకు వచ్చిన సిఎంను కలిశారు. బాధలను ఏకరువుపెట్టారు. స్పందించిన సిఎం వెంటనే ఒక్కొక్కరికి రూ.లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించారు. సిఎం వెంట హోం మంత్రి తానేటి, ముమ్మిడివరం ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్, తలారి వెంకట్రావు, కలెక్టర్లు హిమాన్షుశుక్లా, డాకర్ కె.మాదని పాల్గొన్నారు. సిఎం వెంట మంత్రులు తానేటి వనిత, వేణు, పినిపే విశ్వరూప్, జోగి రమేష్, ఎంఎల్ఎలు కొండేటి చిట్టిబాబు, పొన్నాడ సతీష్, చిర్ల జగ్గిరెడ్డి, రాపాక వరప్రసాదరావు, ఎంపీ అను రాధ, ఎంఎల్‌సిలు తోట త్రిమూర్తులు, కుడుపూడి సూర్య నారాయణరావు, బొమ్మి ఇజ్రాయిల్, జడ్‌పి చైర్మన్ విప్పర్తి వేణు గోపాలకృష్ణ, రాష్ట్ర హస్తకళల చైర్మన్ కుడిపూడి శైలజ, హిత కారిణి సమాజ చైర్మన్ మునికుమారి, జడ్‌పిటిసి గన్న వరపు శ్రీనివాసరావు, కలెక్టర్‌హిమాన్షుశుక్లా తదితరులు పాల్గొన్నారు.

విఆర్‌ఎలను పర్మినెంట్ చేయాలి

రెండో రోజూ కొనసాగిన దీక్షలు

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లా కలక్టరేట్ వద్ద రెండో రోజు విఆర్‌ఎల అర్ధనగ్న నిరసన ప్రదర్శన తెలిపారు.తెలంగాణాలో చేసినట్లు విఆర్‌ఎలను ఎపిలో కూడా పర్మినెంట్ చేయాలని, తొలగించిన డిఎలు అమలు చేసి, బకాయిలు చెల్లించాలని డిఎ రికవరీ ఆపాలని, నామినీలను విఆర్‌ఎలుగా నియమించాలని, అర్హులైన విఆర్‌ఎలకు గ్రేడ్ 1 విఆర్‌ఒలుగా ప్రమోషన్లు ఇవ్వాలని, చనిపోయిన విఆర్‌ఎ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని. విఆర్‌ఎలకు పనిఒత్తిడి తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం, సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద రెండవ రోజూ మంగళవారం అర్ధనగ్న నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి గుదే దుర్గా ప్రసాద్ నుకాల బలరాం, సంఘం జిల్లా అధ్యక్షుడు వీరభద్రం కార్యదర్శులు సత్యనారాయణ, త్రినాథ్ మాట్లాడుతూ ప్రతిపక్ష హోదాలో జగన్ విఆర్‌ఎల ఆందోళనకు హాజరై ప్రభుత్వ ఉద్యోగులుగా చేస్తానని, ప్రభుత్వ పిఆర్‌సి విఆర్‌ఎలకు అమలు చేస్తానని, ప్రమోషన్లు ఇస్తానని వాగ్దానం చేసి నేడు మాట తప్పారని విమర్శించారు. తహశీల్దార్ కార్యాలయాలలో విఆర్‌ఎల చేత గొడ్డు చాకిరీ చేయించుకుంటున్నారని, సమయం పాలన లేకుండా 24 గంటలు పనులు చేయిస్తున్నారన్నారు. వేతనాలు పెంచాలని అడిగిన సందర్భంలో మీరు పార్ట్ టైం వర్కర్లని, మీకు పిఆర్‌సి వర్తించదని రెండు నాలుకల ధోరణితో ప్రభుత్వ అధికారులు, సిఎం జగన్ వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పక్కనున్న తెలంగాణ రాష్ట్రంలో వీఆర్‌ఏల అందర్నీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ 10తరగతి వారికి ఆఫీస్ సబార్డినేటర్ స్కేల్, ఇంటర్ చదివినవారిని రికార్డ్ అసిస్టెంట్స్ స్కేల్, డిగ్రీ చదివిన విఆర్‌ఎలను జూనియర్ అసిస్టెంట్ స్కేల్ వేతనాలు చెల్లిస్తుంటే, జగన్ ప్రభుత్వం విఆర్‌ఎలను కనీసం పట్టించుకోవడంలేదని అన్నారు. ఇప్పటికైనా సిఎం జగన్ స్పందించి రాష్ట్ర నాయకత్వంతో మాట్లాడి న్యాయమైన డిమాండ్ పరిష్కారం చేయాలని లేకపోతే ఆగస్టు 25న చలో విజయవాడ పిలుపునివ్వాల్సి వస్తుందని అన్నారు. డిమాండ్లు సాధించుకోవడానికి విఆర్‌ఎలు అందరూ సిద్ధపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో లక్ష్మణ్, సుబ్బారావు, శాస్త్రి, గంగాధర్, పరశురాముడు, సత్యనారాయణ, వెంకటలక్ష్మి, మంగాదేవి, సూర్య కుమారి, విఆర్‌ఎలు పాల్గొన్నారు.



అర్థం నగ్న ప్రదర్శన చేస్తున్న విఆర్‌ఎలు

సాగు నీరందక ఎండుతున్న పొలాలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

రుతు పవనాలు ఈ ఏడాది ఆలస్యం గా రావడంతో తొలకరి పంట వరినాట్లు ఆలస్య మయ్యాయి. అప్పటి నుండి ఒకటి రెండు సార్లు అల్పపీడన వర్షాలు కురిశాయి. ఆగస్టు నెలలో ఇప్పటి వరకూ అసలు వర్షం కురవక పోవడంతో పాటు మళ్ళీ ఎండలు పెరిగాయి. తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో నాట్లు వేసిన వరిచేలు ఎండి పోతున్నాయి. పలు వరిచేలు బీటలు వారాయి.వ ఖ్యంగా ప్రతి కాలువ శివారు ప్రాంతాలకు ఇప్పటికే సాగునీరు అందడం లేదు.పూర్తిగా పంటకాలువ నీళ్లపై రైతులు ఆధార పడవలసిన పరిస్థితి ఏర్పడింది. దీనితో తొలకరి నాట్లు వేసిన రైతులు ఆందోళన చెందుతున్నారు. గతంలో ఎన్నడూ ఇంతటి వర్షాభావ పరిస్థితులు చ్చుడలేదని రైతులు చెబుతున్నారు. ముఖ్యంగా కోటిపల్లి, యండగండి,పెకేరు, దంగేరు దుగ్గుదూరులో వరిచేలు సాగునీటికి అల్లాడుతున్నాయి. ఈ మేరకు రైతులు మంత్రి వేణు ను కలిసి సాగునీటిని ఎక్కువగా విడుదల చేయించాలని , పూటు పెంచాలని విజ్ఞప్తి చేశారు.



పేకేరు శివారుప్రాంతంలో నెర్రలు తీసిన వరి చేలు

ప్రజా గాయకుడు గద్దర్‌కు ఘననివాళి

ప్రజాశక్తి-అమలాపురం

ప్రజా గాయకుడు గద్దర్ మరణం తీరని లోటుని ఎపి ఎస్‌సి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బత్తుల నకుల రాజు అన్నారు. అమలాపురం బుద్ధ విహార్ లో మంగళవారం జరిగిన కార్యవర్గ సమావేశంలో భాగంగా గద్దర్ చిత్రపటానికి కార్యవర్గ సభ్యులు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోసంగి బంగారాజు, బిఎస్‌ఆర్.ప్రసాద్, నేరేడుమిల్లి సత్యనారాయణ, ఎం.రవి, గెడ్డం ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు. **అమలాపురం రూరల్ :** ప్రజా గాయకుడు విప్లవ కవి గుమ్మడి విఠల్ రావు (గద్దర్) ఆదివారం అనారోగ్యంతో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచిన విషయం తెలిసిందే. గద్దర్ మరణం తెలుగు జాతికే కాదు యావత్ దేశానికే తీరని లోటు అనిపాలగుమ్మి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల చిత్రలేఖన ఉపాధ్యాయుడు పోలిశెట్టి నరసింహ చంద్రకుమార్ అన్నారు. ఈ సందర్భంగా గద్దర్‌కు నివాళులు అర్పిస్తూ.. వాటర్ కలర్స్ ఉపయోగించి గద్దర్ చిత్రాన్ని వేశారు. **రామచంద్రపురం:** స్థానిక మెయిన్ రోడ్డు వద్ద గల అంబేద్కర్ విగ్రహం దగ్గర రామచంద్రపురం ఎస్‌సి, ఎస్‌టి ఫెడరేషన్ అధ్యక్షుడు పి.ప్రసాద్, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు బి. సిద్ధూ, రామచంద్రపురం న్యాయవాది గాలింకి చిట్టిబాబు, అరుణోదయ జిల్లా కార్యదర్శి వి. భీమా శంకర్ తదితరులు విప్లవనాయకుడు గద్దర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.




గద్దర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దశ్యం

మణిపూర్ ఘటనలపై నిరసన


ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

మణిపూర్ జరుగుతున్న దాడులు మారణ హోమాలను నిరసిస్తూ క్రైస్తవ సంఘాలు మంగళవారం శాంతి ర్యాలీ నిర్వహించారు.తొలుత మణిపూర్ ఘటనలపై గొల్లవిల్లి సెంటర్ లో ప్లకార్డులతో నిరసన తెలిపారు.అనంతరం పాస్టర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు గెడ్డం లాజరు ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు,క్రైస్తవ సంఘాల సభ్యులు పాల్గొని గొల్లవిల్లి నుంచి ఉప్పలగుప్తం వరకు శాంతి ర్యాలీ నిర్వహించి తహశీల్దార్ జవ్వాది వెంకటేశ్వరి కి వినతి పత్రం అందజేశారు. మణిపూర్ లో మహిళలకు రక్షణ కల్పించి దోషులను వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, సర్పంచ్ వాకపల్లి ఈశ్వరి, అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు కరాటం సామ్యూల్, కార్యదర్శి సాపే డేవిడ్, పండు డేవిడ్, వాకపల్లి సత్యనారాయణ, దేవదాసు రాజేష్ కుమార్, పాస్టర్ లు పాల్గొన్నారు.



తహశీల్దార్ వెంకటేశ్వరికి వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

కార్టూ'నిజం'





పాల్గొన్న పిల్లి సూర్యప్రకాష్, పార్టీ శ్రేణులు

ఘనంగా పిల్లి సుభాష్ చంద్రబోస్ పుట్టిన రోజు వేడుక

ప్రజాశక్తి-రామచంద్రపురం

రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ పుట్టినరోజు వేడుకలు ఆయన అభిమానులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఇక్కడ మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్య క్రమం లో ఆయన తనయుడు పిల్లి సూర్య ప్రకాష్ కేకు కట్ చేశారు. అనంతరం ఇక్కడ గల గాంధీ విగ్రహానికి, వైఎస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహాల కు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్య క్రమంలో వైసిపి అభిమానులు, కార్య కర్తలు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ శివాజీ, మాజీ జెడ్‌పిటిసి సభ్యుడు ఇంత సంతోషం తదితరులు పాల్గొని బోస్ కు శుభాకాంక్షలు తెలిపారు.

నాగులపేట కాలనీలో రోడ్డు నిర్మాణం పూర్తి

ప్రజాశక్తి-ఆలమూరు

మడికి శివారు నాగులపేట కాలనీ వాసులు నిత్యం వెళ్లే లోతట్టు రోడ్డుకు ఎట్టకేలకు మోక్షం లభించింది. ఈ మార్గం వర్షం వస్తే మడుగును తలపిస్తూ కాలనీవాసులు ఇబ్బందులుపడేవారు. దీనిపై పలుమార్లు స్థానిక సర్పంచ్ ఉండ్రాజపు లక్ష్మి మౌనిక చిన్న, ఏఎంసీ చైర్మన్ యనమదల నాగేశ్వరరావులు ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి, ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, ఎంపిడిఒ కె.జాన్ లింకన్ దష్టికి తీసుకెళ్లగా వారు పరిశీలించారు. దీనిపై స్పందించిన ఎంఎల్ఎ రూ.4.50 లక్షలు మంజూరు చేశారు. దీంతో నిర్మాణం రోడ్డు పూర్తి చేశారు. ఈ సందర్భంగా మంగళవారం రోడ్డును పరిశీలించిన సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధే తన లక్ష్యమని అన్నారు.



అభివృద్ధి చేసిన రోడ్డు పరిశీలిస్తున్న సర్పంచ్ లక్ష్మీమౌనిక

వృద్ధాశ్రమంలో ఎంఎల్ఎ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-మండపేట

స్థానిక మయూరి వృద్ధాశ్రమంలో ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు 69వ పుట్టినరోజు వేడుకలు పట్టణ పార్టీ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు అధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. కేకు కట్ చేసి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, వద్ధులకు పంపిణీ చేశారు. అనంతరం 50 మందికి వద్ధులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో గనిశెట్టి రామకృష్ణ, బొడ్డు రామకృష్ణ, చింతల శ్రీను, పాలచర్ల వెంకన్నబాబు, పివి.రమణ, వింజరపు చిన్న, బాబ్జి, భైలపూడి సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.**కపిలేశ్వరపురం :** మండలంలోని కేదార్లంకలో మంగళవారం ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ రంకిరెడ్డి సత్యవతి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాణా సంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసారు.



కేక్ కట్ చేస్తున్న దృశ్యం

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం వెంకటేశ్వరస్వామి ఆలయంలో కోనేరు తూర్పు, ఉత్తర భాగంలో 27 నక్షత్రాలకు సంబంధించిన మొక్కలను మంగళవారం లయన్స్ క్లబ్ గవర్నర్ వేలూరి సూర్యనారాయణ, ఆలయ ఛైర్‌పర్సన్ దూడల విరీతదేవి కలిసి నాటారు. విరీతదేవి మాట్లాడుతూ ఈ మొక్కలను కొన్ని లయన్స్ క్లబ్ వారి సహకారంతో సమకూర్చారని అన్నారు. కోనేరు పరిసర ప్రాంతం అంతా మంచి ఆహ్లాదకరమైన వాతవరణం తయారు చేయడానికి పనులు జరుగుతున్నాయిని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ వైస్ గవర్నర్ వజ్రపు కోటేశ్వరరావు, ట్రస్ట్ బోర్డు సభ్యులు, ఇఒ డి.సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-మామిడికుదురు

లూటుకుర్రులో 15 వ ఆర్థిక సంఘం నిధులు రూ.3.50 లక్షల వ్యయంతో రెండు చోట్ల నిర్మించే సిసి రోడ్ల నిర్మాణ పనులకు మంగళవారం సర్పంచ్ అడబాల రామ సత్యనారాయణ (తాతకాపు) శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యుడు నామన వెంకటేశ్వరరావు, వార్డు సభ్యులు పాలూరి పెద్దిరాజు, అడబాల ఆంజనేయులు, అడబాల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.**అమలాపురం రూరల్ :** రెడ్డిపల్లి లో రూ.20 లక్షలు తో నిర్మిస్తున్న నూతన సిసి రోడ్లను మంగళవారం సర్పంచ్ కరాటం ప్రసన్న పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలతో రోడ్డు నిర్మాణం చేయాలని కాంట్రాక్టర్‌కు, అధికారులుకు సూచించారు. మిగిలిన రోడ్లు ను వేగవంతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి సత్తిబాబు, ఇంజినీర్ అసిస్టెంట్ గుత్తుల పార్థు, వాలంటీర్ ప్రవీణ్, సూరిబాబు, కె.మనోహర్, ఎన్.సతీష్,స్వాతి,అర్.మహేష్ తదితరులు పాల్గొన్నారు.



లూటుకుర్రులోశంకుస్థాపనచేస్తున్నసర్పంచ్ తాతకాపు

చర్చి అభివృద్ధికి ఎంపిపి విరాళం

ప్రజాశక్తి-ఆలమూరు

మండలంలోని చొప్పెల్ల గ్రామ పరిధిలోని ఎస్‌సి పేటలో ఉన్న లూథరన్ చర్చి అబివృద్ధికి ఎంపిపి తోరాటి లక్ష్మణరావు రూ.50 వేలు మంగళవారం విరాళంగా అందజేసి తన దాతత్వాన్ని చాటుకున్నారు. ఆయన వెంట వైసిపి నేతలు మగ్గం ప్రేమ కుమార్, తదితరులు ఉన్నారు.

పలుచోట్ల సంపూర్ణ పోషణ కిట్ల పంపిణీ

ప్రజాశక్తి-యంత్రాంగం

వైఎస్ఆర్ సంపూర్ణ షోషణ పథకంలో భాగంగా జిల్లాలో పలుచోట్ల పోషణ కిట్లను ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు మంగళవారం పంపిణీచేశారు. :

మండపేట: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వైస్సార్ సంపూర్ణ పోషణ పథకంలో భాగంగా ప్రభుత్వం గర్భిణులకు, బాలింతలకు అందించే టేక్ హెూమ్ రేషన్ పంపిణీ కార్యక్రమం మండల అభివద్ధి అధికారి ఐదం రాజు,సిడిపిఒ గజలక్ష్మిల ఆధ్వర్యంలో నిర్వహించారు. జెడ్‌పిటిసి సభ్యురాలు కురుపూడి భవాని రాంబాబు, వైస్ ఎంపిపి పసుమర్తి నాగేశ్వరరావు పాల్గొని పోషణ కిట్ల పంపిణీచేశారు. ఈ సందర్భంగా వారు. తల్లి పాల యొక్క ప్రాముఖ్యతను అవగాహన కల్పించి, గర్భిణులలకు సామూహిక సీమంతలు చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్వైజర్లు సత్యవేణి, రత్నకుమారి, సింహాచలం, సెక్టార్ నాయకులు రాణి, బేబీ, వజ్రం, కుమారి,నాగవేణి తదితరులు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురం: రాష్ట్ర ప్రభుత్వం చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు పౌష్టికాహారం అందిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి, దుర్గారావు, జెడ్‌పిటిసి సభ్యుడు పుట్టపూడి వీర వెంకట సూర్యనారాయణ మూర్తి అన్నారు. మంగళవారం మండపేట ప్రాజెక్టు పరిధిలోని కపిలేశ్వరపురం మండల పరిషత్ సమావేశ మందిరం లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణులు, బాలింతలకు, నిర్వహించిన సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ చేశారు. సిడిపిఒ ఎ.గజలక్ష్మి మాట్లాడుతూ మండలంలో 78 అంగనవాడి సెంటర్లు ఉన్నాయని, సుమారు 782 మంది గర్భిణులు, బాలింతలు ఉన్నారని తెలిపారు. అనంతరం వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఎం.రామకష్ణారెడ్డి, తహశీల్దార్ కె.సూర్యారావు , ఉప సర్పంచ్ బొక్కా రాంబాబు, గ్రామ అధ్యక్షులు కట్టా మురళీకష్ణ , ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీల కార్యకర్తలు, ఆయాలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ఉప్పలగుప్తం : ఐసిడిఎస్ ఆధ్వర్యంలో విలసవిల్లి అంగన్ వాడి కేంద్రంలో గర్భిణీలు బాలింతలకు వైఎస్ఆర్ పోషకాహార కిట్లను సర్పంచ్ సలాది ఊర్మిళాదేవి అందజేశారు. కార్యక్రమంలో వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు సలాది సతీష్,కోలా ఏసు,కర్రా చిన్న, పంచాయతీ కార్యదర్శి దాసరి కష్ణాజీ, విఆర్ఒ అహ్మద్ అలీషా, అంగన్ వాడి టీచర్ వడ్డి నరసాయమ్మ తదితరులు పాల్గొన్నారు.



మండపేటలో కిట్లుఅందిస్తున్న జెడ్‌పిటిసి తదితరులు

ఎంఎంసి ఛైర్మన్‌కు అభినందన

ప్రజాశక్తి-ఆలమూరు

మండలంలోని మడికికి చెందిన మాజీ సర్పంచ్ యనమదల నాగేశ్వరరావును ఆలమూరు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ఛైర్‌న్‌గా నియమిస్తూ ఉత్తర్వులు వెలువడిన విషయం విదితమే. దీంతో మంగళవారం ఆలమూరు మండల మహిళా సమాఖ్య ఎపిఎం ఎం.ధనరాజు ఆధ్వర్యంలో ఆయన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి అభినందన సత్కారం నిర్వహించారు. కార్యక్రమంలో సిసి సుబ్బారావు, అకౌంటెంట్ నవీన్ కుమార్, విఒఎలు సిహెచ్.హర్షవర్ధని, సిహెచ్.పార్వతి, సిహెచ్.దుర్గాదేవి, ఎం.గన్నమ్మ, కె.సత్యవేణి, తదితరులు పాల్గొన్నారు.

500 ఐ డ్రాప్స్ బాటిళ్ల పంపిణీ

ప్రజాశక్తి-మండపేట

శరవేగంగా వ్యాపిస్తున్న కళ్ళకలక నివారణలో భాగంగా మండపేట లయన్స్ క్లబ్ అద్వర్యంలో స్థానిక బస్ షెల్టర్ వద్దపట్టణ ప్రజలకు 500 ఐ డ్రాప్స్ బాటిల్స్ ను మంగళవారం క్లబ్ ప్రతినిధులు పంపిణీ చేశారు. కార్యక్రమం క్లబ్ అధ్యక్షులు చెన్నా రాంబాబు, జోన్ ఛైర్‌పర్సన్ జి.వి.తాతరాజు, లయన్ మెంబెర్స్ కర్రి నారాయణ రెడ్డి, కాళ్ళ బాబు, కొనే వీర్రాజు, చక్కా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

'వివేకానంద' విద్యార్థుల రక్తదానం

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం ఏరియా ఆస్పత్రిలో మంగళవారం స్వామి వివేకానంద యోగా ఆశ్రమం గురువు డాక్టర్ యోగ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అమలాపురం స్థానిక ఏరియా ఆసుపత్రిలో 20 మంది విద్యార్థులు రక్తదానం నిర్వహించారు. కార్యక్రమంలో యోగా ఆశ్రమం విద్యార్థులు సి.రెడ్డి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



చీడ పీడ నివారణకు బ్రహ్మాస్త్రం తయారీ విధానం

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి-అంబాజీపేట

ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో సేద్యం చేస్తే ఖర్చులు తగ్గించుకోవడమే కాకుండా ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవచ్చని ప్రాజెక్ట్ రిసోర్స్ పర్సన్ జనిపల్లి నాగవేణి డ్వాక్రా మహిళలకు మరియు రైతులకు అవగాహన కల్పించారు. ముక్కామల యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం బ్రహ్మాస్త్రం తయారీతో చీడ, పీడ నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తయారీ విధానం ఉమ్మెత్త, జామ, సీతాఫలం, బొప్పాయి, వేపాకులు విడివిడిగా 5 కేజీలు దంచి 70 లీటర్ల ఆవుమూత్రం వేసి అయిదు పొంగులు వచ్చే వరకు ఉడికించి నాలుగు గంటల తర్వాత వినియోగించుకోవచ్చన్నారు. ఎకరాకు 5 లీటర్ల చెప్పున 100 లీటర్ల నీటిలో కలిపి స్ప్రే చేయడంతో పురుగుల నివారణతో పాటు పూత పిందెరాలుడు నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిఆర్పి కొప్పిశెట్టి మల్లేశ్వరి, జి.పుల్లయ్య, ఎస్‌హెచ్‌జి మహిళలు, రైతులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

యువకుడు మృతి

ప్రజాశక్తి-కడియం

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన కడియం గ్రామంలోని పడాలవారి వీధికి చెందిన యువకుడు బూసి దుర్గామల్లేశ్వరరావు మృతి చెందాడు. మల్లేశ్వరరావు సోమవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. అపస్మారకస్థితిలో ఉన్న అతన్ని కుటుంబ సభ్యులు కడియం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. మెరుగైన వైద్యం కోసం అక్కడ నుంచి రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటి నుంచి చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మంగళవారం మరణించాడు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు కడియం పోలీసులు తెలిపారు .

అప్పు చెల్లించట్లేదని దాడి

కరెంట్ స్తంభానికి కట్టేసి కొట్టిన వైనం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్

తీసుకున్న అప్పు చెల్లించట్లేదనే నెపంతో వ్యక్తిని విద్యుత్ స్తంభానికి కట్టి తీవ్రంగా కొట్టారు. ప్రస్తుతం బాధితుడు చావుబతుకుల మధ్య రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటన ధవళేశ్వరంలోని స్థానిక మార్కెట్ వద్ద చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కర్రి సాయిరావు, కర్రి మంగ, కర్రి ప్రమీల వద్ద గాడ అబ్బులు రూ.5లక్షల వరకూ అప్పు తీసుకున్నాడు. తిరిగి చెల్లించకపోవడంతో అతన్ని కులం పేరుతో దూషిస్తూ అవమానపరిచారు. మంగళవారం రాత్రి 12 గంటల సమయంలో సాయిరావు, మంగ, ప్రమీలలు కలిసి అబ్బులుని పట్టుకుని విద్యుత్ స్తంభానికి కట్టేశారు. అత్యంత పాసవికంగా కొట్టారు. తీవ్రంగా గాయపడిన అబ్బులు ప్రస్తుతం రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

గాయపడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి న మేకల చిట్టిబాబు చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మంగళవారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఎస్.యానానికి చెందిన మేకల చిట్టిబాబు(47)అదే గ్రామంలో ఉన్న రవ్వ ఆన్‌షోర్ ఆయిల్ కంపెనీలో ఎలక్ట్రీషియన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. అమలాపురంలో కాపురం ఉంటున్నాడు. ఈ నెల 4న ఎస్.యానాంలో విధులు ముగించుకుని తిరిగి అమలాపురం ఇంటికి ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. చల్లపల్లి జమీందారి తూము వద్దకు వచ్చేసరికి ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో చిట్టిబాబు తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన చిట్టిబాబును చికిత్స నిమిత్తం అమలాపురం కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మంగళవారం మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అమలాపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ జి.వెంకటేశ్వరరావు తెలిపారు.

యువకుడ్ని కాపాడిన పోలీసులు

ప్రజాశక్తి-ఆలమూరు

మండలంలోని జొన్నాడ గౌతమి పాత బ్రిడ్జి పైనుంచి గోదావరిలోకి దూకి ఆత్మహత్యకు ప్రయత్నిస్తున్న ఒక యువకుడ్ని హైవే పెట్రోలింగ్, పోలీసులు కాపాడారు. మంగళవారం ప్రమాదాలు నివారణలో భాగంగా హైవే పెట్రోలింగ్ హైవే పోలీస్ పెట్రోలింగ్ పైలెట్ వాహనాలు గస్తీ తిరుగుతున్నాయి. ఈ సమయంలో గౌతమి పాత బ్రిడ్జిపై నుండి గోదావరిలోకి దూకేందుకు ప్రయత్నిస్తున్న ఉండ్రాజవరం మండలం పెరికిలు గ్రామానికి చెందిన బచ్చా సతీష్‌ను పోలీసులు ఆపారు. సతీష్ తణుకులో ఓ ప్రైవేట్ బంకులో పనిచేస్తున్నాడు. ఇటీవల అనారోగ్యానికి గురయ్యాడు. మందుల కోసం రావులపాలెం వచ్చాడు. అక్కడ నుండి జొన్నాడ వైపుకు వచ్చి పాత బ్రిడ్జి గోడ ఎక్కి గోదావరిలోకి దూకేందుకు ప్రయత్నం చేస్తుండగా హైవే పోలీసులు గుర్తించి కాపాడారు. సిబ్బందిని ఎస్ఐ ఎస్.శివప్రసాద్ అభినందించారు.

37.37 కింటాళ్ల బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

కొవ్వూరు మండలం వేములూరులో అక్రమంగా నిల్వ ఉంచిన 37.37 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి కె.కుమార్ తెలిపిన వివరాల మేరకు మంగళవారం తూర్పు గోదావరి జిల్లాలోని కొవ్వూరు మండలములోని వేములూరు గ్రామంలో 3-78/బి నెంబరు గల ఇంట్లో పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచారని సమాచారం అందిందన్నారు.దీంతో విజిలెన్స్ అధికారులు, రెవెన్యూ, సివిల్ సప్లయిస్ అధికారులతో కలసి ఇంట్లో తనిఖీలు నిర్వహించారు. 82 బస్తాల్లో 37.37 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని గుర్తించారు. కొల్లేపర శ్రీనివాసమూర్తి కొవ్వూరు మండలంలోని వేములూరు, ఔరంగాబాద్, కొవ్వూరు టౌన్ గ్రామల కార్డుదారుల నుంచి ఈ బియ్యాన్ని సేకరించాడన్నారు. అదే బియ్యాన్ని అధిక ధరకు కొవ్వూరు మండలంలో కోళ్లఫామ్‌లకు విక్రయిస్తున్నాడని తెలిపారు. ఈ బియ్యానికి సంబంధించి ఎటువంటి బిల్లులు లేవన్నారు. వీటి విలుల సుమారు రూ.1.54లక్షలు ఉంటుందన్నారు. వీటిని స్వాధీనం చేసుకుని నిందితునిపై 6-ఎ కేసు నమోదు చేశామన్నారు. పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసినా, నిల్వ చేసినా చర్యలు తప్పవన్నారు. కొల్లేపర శ్రీనివాసమూర్తి కొవ్వూరు మండలంలోని ఔరంగాబాద్ గ్రామంలోని చౌక దుకాణం డీలర్‌గా ఉన్నాడన్నారు. ఈ రేషన్ షాపును కూడా తనిఖీలు చేశామన్నారు. గ్రౌండ్ స్టాక్‌కు, ఈ-పాస్ మెషిన్‌కు వ్యత్యాసం వున్నందున కొవ్వూరు సివిల్ సప్లయ్స్ అధికారులు చౌక దుకాణంపై 6-ఎ కింద కేసు నమోదు చేశారన్నారు. ఈ తనికీల్లో ఇన్‌స్పెక్టర్ రమేష్, వ్యవసాయ అధికారి భార్గవ మహేష్, హెడ్ కానిస్టేబుల్ జీవానందంపాల్గొన్నారు.

పూర్తయిన ఇళ్లకు వసతులు కల్పించాలి

అధికారులకు కలెక్టర్ కృతికాశుక్లా ఆదేశం

ప్రజాశక్తి - కాకినాడ

జిల్లాలో జగనన్న లే అవుట్‌లలో పూర్తయిన ఇళ్లకు మంచినీటి కుళాయిలు, విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడంతో పాటు మరుగుదొడ్లు నిర్మాణం చేయాలని కలెక్టర్ డాక్టర్ కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి గృహ నిర్మాణాలు, హార్టీకల్చర్ ప్లాంటేషన్, గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ సర్వే, నాడు-నేడు పనులు, సిసిఆర్‌సి కార్డుల పంపిణీ, బ్యాంకు రుణాల మంజూరు, జగనన్న పాల వెల్లువ, పశువుల కొనుగోలు, ప్రభుత్వ శాశ్వత భవనాలు వంటి అంశాలకు సంబంధించిన పురోగతిని క్షేత్రస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డుల పంపిణీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా వేగవంతం చేయాలన్నారు. వ్యవసాయ, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేసి కౌలు రైతులందరికీ కార్డుల పంపిణీ చేపట్టాలన్నారు. అర్హత ఉన్న కౌలు రైతులను గుర్తించి పంట రుణాలు మంజూరు ప్రక్రియ చేపట్టాలని అధికారులకు కలెక్టర్ స్పష్టం చేశారు. బ్యాంకు అధికారులతో మాట్లాడి కౌలు రైతులకు రుణాల మంజూరు చేపట్టాలన్నారు. జగనన్న పాలవెల్లువలో ఎక్కువమంది రైతులు పాలు పోసేవిధంగా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి కేంద్రంలో రోజుకు కనీసం 150 లీటర్ల పాల సేకరణ లక్ష్యంగా తీసుకోవాలన్నారు. పాడి రైతులకు పశువులు కొనుగోలు చేసేందుకు రుణం మంజూరుకు దరఖాస్తులు తీసుకోవాలని ఆదేశించారు. జగనన్న పాలవెల్లువ పథకానికి సంబంధించి బిఎంసియు యూనిట్ల గ్రౌండింగ్ చేపట్టాలని సూచించారు. వాలంటీర్ ఎడ్యుకేషన్ సర్వే, గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ సర్వేను సక్రమంగా నిర్వహించాలన్నారు. వివరాలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కలెక్టరు తెలిపారు. భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యకలా పాలతో పాటు బిఎల్‌ఒల ద్వారా 2023, జులై 21న ప్రారంభమైన ఇంటింటి సర్వే ప్రక్రియ అన్ని పోలింగ్ స్టేషన్ల పరిధిలో సజావుగా చేపట్టాలన్నారు. ప్రతి ఇంటినీ సందర్శించి ఆ ఇంట్లో ఉన్న ఓటర్లను తనిఖీ చేయాల న్నారు. ఫారం-6 ద్వారా 2024, జనవరి 1 నాటికి 18 ఏళ్లు నిండిన వారు ఓటరుగా నమో దుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్-ఎస్ఆర్)-2024 కింద దోష రహిత ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించాలని కోరారు. నిర్మాణం పూర్తయిన గ్రామ సచివాలయం, ఆర్‌బికె, వెల్ నెస్ సెంటర్ భవనాలను అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టరు అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జెసి ఎస్.ఇలాక్కియా, గృహ నిర్మాణ శాఖ పీడీ బి.సుధాకర్ పట్నాయక్, డిఇఒ నాగమణి, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, డిఆర్‌డిఎ ఏపీడీ కె.శ్రీరమణి, ఎస్ఇ పిఆర్, డిఎల్‌డిఒలు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతన్న కలెక్టర్

మందుగుండు దుకాణంలో పేలుడు

ప్రజాశక్తి-బిక్కవోలు

తొస్సిపూడి గ్రామంలో అనధికారకంగా నిల్వ ఉంచిన మందు గుండు దుకాణంలో అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. కోటి రూపాయలు ఆస్తి నష్టం సంభవించింది పోలీసులు, స్థానికులు, రెవిన్యూ సిబ్బంది, తెలిపిన వివరాల ప్రకారం తొస్సిపూడి గ్రామంలో ఉదయం 8.50 గంటలలకు రామకృష్ణా రెడ్డి ఎంటర్ ప్రైజస్, ఐఒసి పెట్రోల్ బంక్ పక్కన ఉన్న కొవ్వూరి వెంకటరెడ్డికి చెందిన రేకుల షెడ్డులో అనధికారకంగా నిల్వ ఉంచిన మందు గుండు సామాగ్రి దుకాణంలో పేలుడు జరిగింది. పందలపాక పంచాయతి పరిధిలో కె. గోవింద చెందిన శ్రీవెంకట దుర్గా గ్రాండ్ ఫైర్ వర్క్స్ పేరుతో బాణసంచా సామగ్రి, ముడి సామగ్రిని ఎలాంటి అనుమతులు లేకుండా నిల్వ ఉంచారు. మంగళవారం ప్రమాదవశాత్తూ అగ్నిప్రమాదం జరగడంతో పెద్ద ఎత్తున పేలుడు చోటుచేసుకుంది. పేలుడు ధాటికి ప్రక్కన ఉన్న పెట్రోల్ బంక్ గోడ పగిలింది. జనరేటర్లు, రేకుల షెడ్, ఆఫీస్ రూమ్ ఫర్నిచర్ ధ్వంసం అయ్యింది. అదేవిధంగా గాయత్రీ రైస్ మిల్ యొక్కప్రహరీ గోడ కూలిపోయింది. రైస్ మిల్లుకు గల నాలుగు గొడౌన్లు రేకుల షెడ్, ఫర్నిచర్ ధ్వంసం అయ్యాయి. పెట్రోల్ బంక్ నకు ఎదురుగా ఉన్న రామిరెడ్డి గోడౌన్లు పైకప్పులు పగిలాయి. పెట్రోలు బంక్‌కు వెనకాల ఉన్న పొలంలో పనిచేస్తున్న వినకోటి ఆంజనేయులు, ఇడిశాకు చెందిన మధాబ్ బిషారిలపై రాళ్లు ఎగిరిపడి పడటంతో స్వల్పంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణ నష్టం సంభవించలేదు. ఈ సంఘటన జరిగిన సమయానికి అనపర్తి ఫైర్ సిబ్బంది సిఎం పర్యటనలో విధులు నిర్వహించేందుకు వెళ్లారు. దీంతో రామచంద్రపురం ఫైర్ సిబ్బంది వచ్చి మంటలు అదుపు చేశారు. విఆర్ఓ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ బుజ్జి బాబు తెలిపారు. సంఘటన స్థలాన్ని డిఎస్‌పి కిషోర్ కుమార్, సిఐ, శ్రీనివాస్, తహశీల్దార్ పోసిబాబు, జిల్లా అగ్నిమాపక అధికారి , మార్టిన్ లూథర్ కింగ్ పరిశీలించారు.



ప్రమాదం జరిగిన ప్రాంతం



హాజరైన పార్టీల నాయకులు

ఓటర్ సర్వేకు రాజకీయ పార్టీలుసహకరించాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం నియోజకవర్గ పరిధిలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఓటర్ల రీ సర్వే వేగవంతంగా పూర్తి అయ్యేందుకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఆర్‌డిఒ జె.సీతారామారావు విజ్ఞప్తి చేశారు. మంగళవారం సాయంత్రం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో వివిధ పార్టీల ప్రతినిధులతో ఓటర్ రీ సర్వేపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ రీ సర్వేలో పారం- 6కు సంబంధించి 158, ఫారం-7కు సంబంధించి 59, ఫారం-8కి సంబంధించి 178 దరఖాస్తులు అందాయన్నారు. ఓటర్ లిస్టుల రీ సర్వే, వాటర్ జాబితాలపై ప్రజలందరూ అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో తహశీల్దార్ జితేంద్ర, మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్ర, టిపిఒ ఉమామహేశ్వరరావు, డిప్యూటీ తహశీల్దార్ కాంతారావు, వైసిపి తరపున జడ్‌పిటిసి సభ్యులు గవరసాన సూరిబాబు, చింతా శ్రీనివాసరావు, టిడిపి తరపున ఎలిశెట్టి నాని తదితరులు పాల్గొన్నారు.



రంగవల్లి నగర్‌లో సొంత నిధులతో గ్రావెల్ రోడ్లు ఏర్పాటు

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

మండలంలోని రంగవల్లి నగర్ కాలనీలో ఎపి రైతు కూలీ సంఘం సొంత నిధులతో మంగళవారం గ్రావెల్ రోడ్లు నిర్మించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడారు. 25ఏళ్లుగా దళిత, బలహీనవర్గాల ప్రజలు తుప్పలతో, డొంకలతో ఉన్న భూమిని శుభ్రం చేసి మట్టితో మెరక చేసుకుని నివాసయోగ్యంగా మార్చి ఇల్లు నిర్మించుకుని జీవిస్తున్నారన్నారు. వీధులు పల్లంగా ఉండడంతో వర్షాకాలం బురదమయమై రాకపోకలుకు ఇబ్బందిగా ఉండేదన్నారు. రంగవల్లి నగర్ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలన్నారు. రోడ్లు నిర్మించాలని అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగిన పట్టించుకున్న నాధుడే కరువయ్యారన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం పూనుకొని సుమారు రూ.5 లక్షలతో ప్రజల రాకపోకలకు సౌకర్యంగా ఉండే విధంగా వీధులన్నీ గ్రావెల్ రోడ్లు నిర్మించిందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు జోక్యం చేసుకొని సిసి రోడ్లు, డ్రైనేజీలు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేశెట్టి సురేష్, లక్ష్మి, శ్రీను, ఎర్రం నాగబాబు, కొమిరెడ్డి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సీతారాంపురం శ్మశానాన్ని బాగు చేయాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

కోరంగి పంచాయతీ పరిధిలోని సీతారామపురం ఎత్తిపోతల పథకం వద్ద గల శ్మశాన వాటికను బాగు చేయాలని సిపిఎం మండల కన్వీనర్ టేకుమూడి ఈశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఈ శ్మశానం కంపలు, తుప్పలతో అపరిశుభ్రంగా ఉందన్నారు. ఈ శ్మశాన వాటికకు ఎదురుగా ఉన్న రొయ్యల కంపెనీ వ్యర్థాలను డంప్ చేస్తున్నారన్నారు. కొంతమంది వేస్ట్ మెటీరియల్ తెచ్చి అక్కడ పడేస్తున్నారన్నారు. దీని వల్ల అంత్యక్రియిలకు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి శ్మశాన స్థలాన్ని శుభ్రం చేయించాలన్నారు. రొయ్యల కంపెనీలపై చర్యలు తీసుకోవాలన్నారు.



విద్యారంగానికి అధిక ప్రాధాన్యత

ప్రజాశక్తి - పెదపూడి

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో వైసిపి ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తుందని వైసిపి రాష్ట్ర నేత అద్దంకి ముక్తేశ్వరరావు అన్నారు. మండలంలో మంగళవారం సంపర జడ్‌పి పాఠశాలలో విద్యాశాఖ ఇంటరాక్టివ్ ప్యాలస్ యూనిట్లను ముక్తేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ముక్తేశ్వరరావు మాట్లాడుతూ ఎంఎల్ఎ సత్తి సూర్యనారాయణరెడ్డి సారథ్యంలో పాఠశాల ఆధునికీకరణ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఆధునిక విద్య రంగానికి ఇంటరాక్టివ్ ప్యాలస్ నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు ఎం.రామఅయ్యన్న, ఎలుగుబంటి శ్రీరామచంద్రమూర్తి, సలాది విమల శ్రీనివాస్, ఉపాధ్యాయులు సంమ్మంగి శ్రీరాములు పాల్గొన్నారు.



పథకాలను వివరిస్తున్న దొరబాబు

వైసిపి ప్రభుత్వంతోనే ప్రజా సంక్షేమం

ప్రజాశక్తి - పెద్దాపురం

ప్రజా సంక్షేమం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ద్వారానే సాధ్యమవుతుందని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. మంగళవారం 1వ సచివాలయం పరిధిలోని 1,2 వార్డుల్లో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు, చేతి వృత్తిదారులకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్ర, టిపిఒ ఉమామహేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ దావీదు రాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, జడ్‌పిటిసి సభ్యులు గవరసాన సూరిబాబు, వైస్ ఎంపిపి మిర్యాల రాజా, ఆవాల లక్ష్మీనారాయణ, గోపు మురళి, మున్సిపల్ కౌన్సిలర్లు ఆరేళ్ల వీరరాఘవ, ఆకుల కృష్ణబాపూజీ, విడదాసరి రాజా, సచివాలయ అడ్మిన్ నాగబోయిన రాజబాబు, లక్కాకుల కృష్ణ, శైల గణేష్, రాయి వెంకటేశ్వరరావు, ఎన్.గోవిందు, చింతా శ్రీనివాసరావు, బి.రాజు, టి. అచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

నేడు యువజన సదస్సు

ప్రజాశక్తి - యానాం

యానాం లయన్స్ క్లబ్ పిల్లారాయ, అలాగే లయన్స్ క్లబ్ యానాం, కాపులపాలెం సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం యువజన అవగాహన సదస్సును నిర్వహించనున్నారు. బ్రహ్మ కుమారి సమాజం ద్వారా ఈ సదస్సు జరుగుతుందని లయన్స్ క్లబ్ పిల్లారాయ అధ్యక్షుడు పులవర్తి శ్రీను తెలిపారు. అనంతరం కాపులపాలెం రవి జూనియర్ కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు యువతకు పిలుపునిచ్చారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - యానాం

విద్యుత్ లైన్ల నిర్వహణ కారణంగా బుధవారం యానాంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎఇ లంక కృష్ణారావు తెలిపారు. సాయిరాంనగర్, సంతోష్ నగర్, బ్రహ్మానందనగర్, గోపాల్ నగర్, శ్రీరాంనగర్, యుకెవి నగర్, భీమ్ నగర్, కనకాల పేట, అగ్రహారం, బెజవాడ గార్డెన్స్, కొత్తపేట టీచర్స్ కాలనీ, సాలికోట తదితర ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు.విద్యుత్ వినియోగదారులు దీనిని గుర్తించి సహకరించాలని ఎఇ కృష్ణారావు ఈ సందర్భంగా కోరారు. మిగిలిన ప్రాంతాల్లో యధావిదిగా విద్యుత్ సరఫరా ఉంటుందన్నారు. ట్రీకటింగ్, విద్యుత్ లైన్లకు మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

ఫైలేరియాపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - గండేపల్లి

ఫైలేరియాపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, వ్యాధి లక్షణాలు ఉంటే ముందుగానే వైద్యులను సంప్రదించాలని వైద్యాధికారిని సౌమ్య అన్నారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఫైలేరియా దినోత్సవం సందర్భంగా 50 మంది బాధితులకు పలు సామగ్రిని అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దోమ కాటు వల్ల ఫైలేరియా వ్యాధి వ్యాపిస్తుందన్నారు. ముందుగా కాళ్ళు, చేతులు వాపులు వస్తాయన్నారు. ఇలాంటి లక్షణాలు గుర్తిస్తే వెంటనే సంబంధిత వైద్యాధికారులను సంప్రదించాలన్నారు. వైద్య పరీక్షలు చేయించుకుని వైద్యుల సూచనల మేరకు మందులు వాడితే ఫైలేరియా వ్యాప్తి చెందకుండా చూసుకోవచ్చన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమలు కుట్టుకుండా చూసుకోవాలన్నారు. దోమ తెరలు వాడటం మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో చల్లారావు, ప్రసాదు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తూర్పుపాకలులో వీధిలైట్లకు మరమ్మతులు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం తూర్పు పాకల గ్రామ పరిధిలోని అన్ని వీధుల్లో వీధిలైట్ల రిపేరు పనులు మంగళవారం ప్రారంభించారు. సర్పంచ్ పడాల అన్నపూర్ణ ఆదేశాల మేరకు వైసిపి గ్రామ ఇన్‌ఛార్జి వీరరాఘవులు ఆధ్వర్యంలో అన్ని వీధుల్లో వీధిలైట్లు తనిఖీలు నిర్వహించారు. వెలగని వీధిలైట్లు గుర్తించి మరమ్మతులు చేపడుతున్నారు. గ్రామంలో అన్ని వీధిలైట్లు వెలిగేలా చర్యలు తీసుకుంటున్నామని సర్పంచ్ అన్నపూర్ణ తెలిపారు.

వరిలో ఉల్లికోడు యాజమాన్య పద్ధతులు

ప్రజాశక్తి - పెద్దాపురం

వరిలో ఉల్లికోడు కనిపిస్తే రైతులు అప్రమత్తమై వెంటనే నివారణ చర్యలు తీసుకోవాలని పెద్దాపురం ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ సిహెచ్‌వి.నరసింహారావు, డాక్టర్ ఎఎస్ఆర్.శర్మ, డాక్టర్ ఎస్.బాలాజీనాయక్ రైతులకు సూచించారు. వరి అంకురం ఉల్లికాడ వలె పొడవాటి గొట్టంలా మారి బయటికి వస్తుందన్నారు. ఇది కంకి వేయదన్నారు. నారుమడి దశ నుంచి పిలక దశ వరకు నష్టం కలిగిస్తుందన్నారు. నారుమడిలో చదరపు మీటర్ విస్తీర్ణంలో ఉల్లి కోడి సోకిన, పిలక దశలో 5 శాతం ఉల్లి గొట్టాలు వచ్చినా వెంటనే నివారణ చర్యలు చేపట్టాలన్నారు. విత్తనం మొలకెత్తిన 10 నుంచి 15 రోజుల వరకు లేదా నారుమడిలో నారు తీతకు వారం రోజులు ముందు ఒక సెంటు నారుమడిలో 160 గ్రాములు కార్బోఫ్యూరాన్-3జి గుళికలు వేయాలన్నారు. నాటిన 10 రోజుల నుంచి 15 రోజులకు ఈ గుళికలు వాడాలన్నారు. క్లోరోపైరిఫాస్ 2.5 మిల్లీ లీటర్లు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు.